293) శ్రీ

ప॥ రచనల నిన్నిట రసికుడవు। యిచట విన్నపంబిదె సేసెదను॥

చ॥ పలుకుల చిలుకల పాట కోవిలల। పిలుచులుగా చెలి పెంచెనదే।
అలుగకుమీ నీవందుకు రమణుడ। కల సహజమె యిది కసరులు గావు॥

చ॥ చనుజక్కవలను సతి నెరుల యలుల। ఘనముగ మూకలు గట్టించె।
మొనలు చూపె మోపు గట్టెనని। ననిచి వేసరకు నాథుడవు॥

చ॥ నడపుల హంసల నయన చాతకముల। పడతి శ్రీవేంకటపతి పొదిగె।
నిడువుల గూడుచు నిన్ను సోకించెనని। జడియకుమీ నీ చనవులె మెరసి॥